# ఇప్పుడు వడ్డీ రేటు 8%

15 సం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకంతో
మీకు 1980-81 లో సాలుకు 8% రేటున
చక్రవడ్డీ లభిస్తుంది.

స్వయం ఉపాధి గలవారికి, వేతనాలు తెచ్చుకునేవారికి కూడా
ఈ పథకం విశిష్టమయినది.

ఇందులోని ప్రత్యేకాంశాలు !

- ఒక సంవత్సర లో రు. 100 నుండి రు. 30,000 వరకు పెట్టుబడి పెట్టవచ్చు.
- వడ్డీమీద ఆదాయం పన్ను ఉండదు.
- పెట్టుబడిమీద సంపద పన్ను ఉండదు.
- జీవిత భీమా, సిటిడి మొ॥ వాటితోపాటు ఈ డిపాజిట్ల మీద కూడా రిబేట్ లభిసుంది.
- ఖాతాలోని బ్యాలన్సును కోర్టు డిక్రీతో జప్తు చేసే వీలుండదు.

ఏ హెడ్ పోస్టాఫీసు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఏ శాఖలోగానీ ఈవేళే ఖాతా ప్రారంభించండి

నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్,
(భారత ప్రభుత్వం)
పోస్టుబాక్సు నం. 96,
నాగపూర్-440 001.

80/221




పిలుపాటి ఉమామహేశ్వరమ్



# ఆకలి అంచున

గుడిసెముందు గుంజ కానుకు నిలబడి రోడ్డు వంకే దీక్షగా చూస్తోంది నాగమణి.

మూడ్రోజుల్నించీ ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో, ముల్లోతూ మోకాల్లోతూ మునిగిపోయిన నేల అప్పుడప్పుడే నీళ్ళు జార్తుండబట్టి అక్కడక్కడా కొద్ది కొద్దిగా బైట పడ్తోంది.

గుంటల్లో నిలచిన నీళ్ళలో కాలుజారి పడకుండా అందరూ ఆ కొద్ది నేలమీదే నడుస్తూండబట్టి అడుసులా తయారౌతోంది ఆ కాస్తంత మేరా.

ఉదయం పది గంటల వేళ.

మూడ్రోజుల్నించీ మూసి పెట్టిన మబ్బు మీద కోపంతో చరచరా పైకొచ్చేస్తున్నాడు సూర్యుడు.

చిర చిర్లాడుతూ, చిట చిట్లాడుతూ చికాకు కలిగిస్తూ సూదుల్లా పొడుస్తూ - మబ్బు విడిచిన ఎండ మొగుడు విడిచిన ముండా అన్న సామెతను నిజం చేస్తూ, పట్టప గ్గాలేకుండా పేట్రేగి పోతోంది హఠాత్తుగా వచ్చిన ఎండ.

ముసురు మూలాన్న మూడ్రోజుల్నించీ బేరాల్లేవు.

అంతకు ముందు రోజు పొందుగాడొచ్చి వున్న డబ్బులన్నీ పడేస్కు పోవడం మూలాన యీ మూడ్రోజులూ పస్తులుండాల్సొచ్చింది. ఎన్నడూ అలవాటు లేని పరిస్థితేమో ప్రాణాలు పోతున్నట్టుగా వుంది.

వొక్కటంటే ఒక్క గిరాకీ తగల కుండా మూడ్రోజులు గడవడం యిదే మొదటి సారి. అంచేత ఆకలికి తట్టుకోలేక, నీరసానికి నిల్దొక్కుకోలేక సొమ్మసిల్లి పోతోంది ప్రాణం. దానికి తోడు యీ ముసురు మూలాన విపరీతమైన రొంప పట్టి కొద్ది జ్వరం వచ్చినట్టుగా కూడా వుంది.

మూడ్రోజుల పస్తులు.

దాని మీద అనారోగ్యం.

చెప్పనలవి కాకుండా వుంది నాగమణి దేహ పరిస్థితి.

ఇవేళ కొద్ది తెరిపివ్వడంతో ఆ నీరసం మీదే తయారై నిలబడింది, ఒక్క బేరమైనా తగిలి నాలుగు డబ్బులు చేతిలో పడకపోతే గడిచే మార్గంలేదు కాబట్టి.

కానీ —

అలా ఎదురు చూడడంలోనే నిముషాలు దొర్లిపోతున్నాయి గానీ యింత వరకూ ఒక్క గిరాకీ కూడా తగల్లేదు.

మూడ్రోజుల ముసురు అనంతరం తెల్ల వారి తెరిపివ్వగానే పొద్దున్నే బజారు ఆడదాని పీకకి మనసెవడికి పోతుంది — అని మనసు హెచ్చరిస్తున్నా గత్యంతరం లేక వృత్తి ధర్మం కొద్దీ కడుపు కోసం తెల్ల వార్తూనే తయారై వీధిలో నిలబడింది. వచ్చే పోయే వారి వంక ఆశగా చూస్తూ.

ఎవరి మానాన వారు తలొంచుకు పోతూ దైనందిన కార్యక్రమాల్లో సతమత మౌతున్నారు గానీ గజాని కొకటిగా పరుచుకున్న ఆ పాకల వంక వాటి ముందు నిలబడ్డ నాగమణి లాంటి వాళ్ళ వంక ఎవరూ చూడ్డం లేదు.

క్షణాలు గడుస్తున్నకొద్దీ నిస్త్రాణ ఆవహిస్తోంది.

కడుపులో ఏదన్నా పడ్డేనేగాని నిటారుగా నిలబడ్డానికైనా ఓపిక రాదు అనిపిస్తోంది.

కానీ-చేతిలో కానీ లేకుండా కడుపులో ఏదైనా ఎలా పడ్తుంది.

ప్రక్కనే ఉన్న గురువులు కొట్టువంక చూసింది.

పొద్దున్నే తనతో పాటే లేచి, హోటల్ అనబడే గుడిసె తలుపులు తెరిచి, తడిసినకట్టెల్ని, బొగ్గుల్నీ, మూడ్రోజుల్నించీ బిజినెస్సును పడుకోబెట్టిన "ముండావాన"ని శాపనార్థాలు పెడుతూ నిప్పు రాజేసి ప్రారంభించిన "బిజినెస్సు" ఇప్పుడు మూడు కప్పులూ ఆరు టీలూగా ఉంది.


అప్పటికే పళ్ళెల్లో అమర్చబడి ఉన్న బజ్జీలూ, పకోడీలూ వగైరాలు నోరూరించినా నిగ్రహించుకుంది నాగమణి.

గురువులు మహా నిక్కచ్చి మనిషి.

ఎవరికీ చనువివ్వడు.

అరువంతకన్నా ఇవ్వడు.

"బాకీ పెట్టడమంటూ మొదలెడ్తే తినేస్తారు. పైగా వోసారొచ్చి పోరాదా అంటారు వెకిలిగా. బాకీ చెల్లగొట్టుకోడంకోసం వోసారి పడుకుంటే చాలని తెలిస్తే లైనుకట్టి వర్సగా




పడుకునే ముండలమధ్య వ్యాపారం చెయ్యడం అల్లాటప్పా కాదు జాగ్రత్తగా ఉండాలి" అన్నది అతని ఫిలాసఫీ.

అందుకే ఒంటరిగాడైనా, ముందూ వెనకా ఎవ్వరూ లేకపోయినా ఎవర్నీ దగ్గిరికి చేరనివ్వడు. మరీ ఎవరికేనా ఎప్పుడేనా బేరాలు తగలక చేతిలో డబ్బుల్లేక అల్లాడుతుంటే నియమానికి విరుద్ధంగా పోయి కన్సెషనిస్తున్నట్టుగా ఒక భోజనం, ఒక టిఫినూ మాత్రం అప్పిస్తాడు.

అటువంటి గురువులు దగ్గర విధిలేక ఒక రోజు పస్తుతర్వాత మొన్న ఒక భోజనమూ, టిఫినూ తీసుకుంది అరువుగా. అది పరువై పోయింది. ఇక అరిచి గీ పెట్టినా ఏమీ విదల్చడు. పైగా నిన్న తనుకూడా దుకాణం పెట్టడానికి వీల్లేకపోయింది.

"అందుకే అప్పుకోసం ఎవరన్నా వస్తే నాకే గతిలేదు. ఇక మీకూ కూడాను. పొండి పొండి" అని కసురుకుంటున్నాడు. పొద్దుటిన్నించీ ఆ మంగళహారతులన్నీ వింటూ మళ్ళీ ప్రత్యేకంగా తనుకూడా నోరు ఖాళీ చేసుకోడం ఇష్టంలేక బేరాలకోసం ఎదురు చూస్తూ నిల్చుంది నాగమణి.

"అర్జెంటుగా కనీసం ఒక్క బేరమైనా తగిల్తే గురువుగాడి అప్పు తీర్చేసి ఏదో కొంత తిని కడుపుమంట చల్లార్చుకోవచ్చు." ఒకటికి పదిసార్లు అనుకుంటున్నా ఎవరూ తగలట్లేదు.

సమయం గడుస్తూన్నకొద్దీ రోజూ వుండే ట్రాఫిక్కుని చూస్తూనే విసుగెత్తిపోతోంది.

అవే బళ్ళు.

అవే సైకిళ్ళు.

అవే రిక్షాలు.

అవే పాత మొహాలు.

కొందరు పలకరింపుగా నవ్వి పోతున్నారు

స్కూలు టైమైనట్టుగా ఉంది.

బిలబిలాడుతూ బడికెళ్ళే పిల్లలు ఉత్సాహంగా కేరింతలు కొట్టుకుంటూ రోడ్డుమీద

నిల్చిన నీళ్ళని చిందగొట్టుకుంటూ పోతున్నారు హుషారుగా.

రోజూ కనబడే సీనే అది నాగమణికి.

పనంతా పూర్తిచేసుకుని బేరాలకోసం తను బయట నిలబడే వేళ, ఆ పిల్లలు స్కూలు కెళ్ళేవేళ.

వాళ్ళని చూడగానే నాగమణికి తన చిన్నతనం గుర్తొస్తుంది. గురి తప్పని బాణంలా అది వెంటనే ఆమె మనసులో గుచ్చుకుని ఎన్నో జ్ఞాపకాల గాయాల్ని రేపగా తన అప్పటి బ్రతుకునూ ఇప్పటి బ్రతుకునూ పోల్చి చూసుకుని దుఃఖం పొర్లుకురాగా మనసులోనే కుళ్ళిపోతుంది.

నాగమణి పుట్టడం వేశ్యాకుటుంబంలోనే పుట్టింది.

వాళ్ళ ఇల్లుకూడా ఆ వాడలోనే వుండేది. అందులో చాలామంది కులవృత్తిలోనే వున్నా, వృత్తి మానేసి పెళ్ళిళ్ళు చేసుకుని స్థిరపడి గౌరవంగా కాపురాలు సాగించుకుంటున్న కుటుంబాల్లో నాగమణివాళ్ళదికూడా వొకటి.

నాగమణి తండ్రి ఒక ఆఫీసులో ప్యూన్‌గా పనిచేసేవాడు.

నాగమణి, అంతకుముందో పిల్లాడూ-అంతే వాళ్ళ కుటుంబం చాలా సాఫీగా సజావుగా సాగిపోయేది వాళ్ళ సంసారం.

నాగమణి చిన్నతనంనుంచీ మహా చురుకైనది

అన్నయ్య అల్లరి చిల్లరిగా తిరిగినా తనుమాత్రం ఎంతో శ్రద్ధగా చదూకుని మంచి మార్కులు తెచ్చుకునేది.

ఎనిమిదో తరగతిలో తను స్కూల్ ఫస్ట్ వచ్చినపుడు ఏనివర్సరీలో తనని అందరూ మెచ్చుకోడం ఒకటే ఆమె జీవితంలోని మహత్తరమైన సంఘటన.

ఇప్పటికీ తనదగ్గరున్న ట్రంకు పెట్టెలో ఆ ప్రైజులూ, ఆనాటి పుస్తకాలూ ఇంకా భద్రంగా వున్నాయి.

మనసు బాగలేనప్పుడు ఓసారి చూసుకుంటే ఆరోజులన్నీ గుర్తొచ్చి కొంత ఉపశమనం కల్గడానికి తప్ప అవెందుకూ పనికిరావిప్పుడు

స్కూలు వార్షికోత్సవం రోజున తను తెచ్చిన ప్రైజులూ, సర్టిఫికేట్లూ చూసి తండ్రి ఎంత మురిసిపోయేడో ఆమె కింకా జ్ఞాపకముంది.

గర్వంగా తనని చూస్తూ "నా తల్లిని డాక్టర్ చేస్తాను" అనడమూ గుర్తుంది.

తన ఈడు ఆడపిల్లలందరూ అప్పటికే "వృత్తి" లోకి దిగిపోయి జీవచ్ఛవాల్లా బ్రతుకుతూంటే తను మాత్రం స్కూలు కెళ్ళి రావటం ఎంతో గర్వంగా వుండేది.

తోటి కుర్రాళ్ళు పోకిరీగా "ఐదిస్తాం, పదిస్తాం" అంటూ వెంటబడి ఏడిపించినా అన్ని అవమానాల్ని దిగమింగుకుని బంగారు భవిష్యత్తు కోసం కలలు కంటూ కష్టపడి చదూకునేది.


అందుకే తనకి మంచి మార్కులొచ్చేవి. వాడకట్టులోని వాళ్ళు మాత్రం "బంగారం లాంటి పిల్లని చదువుల్లో పెట్టి అనవసరంగా పాడుచేస్తోంది మనగ్గరుంటే ఈపాటికి ఎంత సంపాయించే వాళ్ళమో" అనుకునే వాళ్ళు.

ఎవరేమనుకున్నా, ఎలా అనుకున్నా తను మాత్రం జీవితంలో ఏదో సాధిద్దామన్న తపనతో వుండేది.

తండ్రి అన్నట్టుగానే తను డాక్టరై పోయినట్టూ, పేదవ రోగాలన్నీ తగ్గించుకొచ్చే వాళ్ళకి బుద్ధి చెప్పి మంచి మార్గానికి తిప్పేస్తున్నట్టూ, వాళ్ళందరూ పశ్చాత్తాపపడి బుద్ధిగా బతుకుతూ సన్మార్గులైపోయి తనను మెచ్చుకుంటున్నట్టూ ఎన్నో కలలు .... ఎన్నో ఆశలు ... ఆశయాలు ...

ఆ మరుసటి సంవత్సరం నాగమణి తొమ్మిదో తరగతిలో వుండగా ఆ కలలన్నీ కూలిపోయేయి తండ్రి హఠాన్మరణం మూలాన.






పిల్లలిద్దరూ చిన్న వయసులో వుండగానే మొగుడు పోయేసరికి నిరాధారమైన సంసారాన్ని ఎలా ఈదవాలో దిక్కుతోచని స్థితిలో అమ్మలక్కల సలహాపై భుక్తి కోసం, వొదిలేసిన కులవృత్తిని మళ్ళీ చేపట్టక తప్పలేదు నాగమణి తల్లికి.

మొగుడు పోయేసరికి చేయి దాటిపోయిన కొడుకుని పట్టడం మరీ కష్టమై పోయిందామెకు.

మారాంతరం చూస్తుండగా మళ్ళీ కులవృత్తిలోకి దిగిన తల్లిని చూసేసరికి మతిపోయింది నాగమణికి. ఆ తర్వాత తన భవిష్యత్తు నూహించుకుని తల్లడిల్లి పోయింది.

చివరికి ఆ రోజు రానే వచ్చింది.

ఎంత తీవ్రంగా ప్రతిఘటిస్తున్నా, తన ప్రమేయం లేకుండానే తల్లీ మిగతా బంధువులంతా కలిసి బలవంతంగా చదువుని గంగలో కలిపేసి తనను మందలో కలిపేరు.

జీవితంలో ఎన్నోమెట్లెక్కి ఏవేవో సాధిద్దామనుకున్న ఆమెకు అవేల్టినించీ ఆ మెట్లు జారుడు మెట్లుగా మారి అథః పాతాళానికి నెట్టడంలో సహాయపడ్డాయి.

కొద్దికాలం తర్వాత తల్లికూడా పోవడంతో నాగమణి బ్రతుకు పూర్తిగా బజారపాలైంది.

ఉన్న ఒక్క తోబుట్టువు ఎందుకూ పనికి రాకుండా పోయేడు.

తల్లి పోయేక నలుగురాడపిల్లల్ని తెచ్చేడు ఓరోజు.

కొయ్యబారిపోయింది నాగమణి వాళ్ళని చూసి.

"ఎవర్రా పిల్లలంతా" అనడిగితే "సీతాంబోళ్ళు....నీవొక్కదాని సంపాదనతో యిల్లు గడుస్తదేంటి" అన్నాడు.

పిచ్చెత్తిపోయింది నాగమణికి.

నోట మాట రాలేదు ఆ జవాబు విన్నాక.

బుర్ర గిర్రున తిరిగిపోయింది పరిస్థితులు మారుతున్న తీరును చూసి. ఉద్వేగమూ, ఉద్రేకమూ ఎంత తారస్థాయికి చేరుకున్నా

యంటే అసలేమీ మాట్లాడలేకపోయింది.

ఏమడిగీ లాభం లేదని, ఏమనీ ప్రయోజనం లేదనీ నిశ్చయించుకుని కోపాన్ని దిగమింగుకుంటూ అసహ్యాన్ని అణచుకుంటూ ఒకేముక్క అంది చివరిమాటగా.

"నీ యిష్టం వచ్చినట్టు ఊరే... నా కనవసరం. ఒక్క మేలు చెయి. ఎక్కడన్నా యింత తిండి పెట్టే ఉద్యోగం చూపి చాలు. ఇవేళ్టినుంచీ ఈ నికృష్టపు బ్రతుక్కి స్వస్తి చెప్పదల్చుకున్నాను."

అంతే.

ఆవేళ్టినుంచి ఎవర్నీ దగ్గరకు రానీలేదు.

ఉద్యోగం చూపెట్టేవరకూ ఊర్కోలేదు కదా.

ఆఖరికి ఉద్యోగం చూపించేడు సహోదరుడు.

"రోగిష్టి భార్యకు సేవజేయడం, పిల్లల ఆలనా పాలనా చూడడం తప్పితే మరేం చేయక్కర్లేదు, మధ్యాన్నం భార్యను హాస్పిటల్ నుంచి తెచ్చేక, సాయంత్రం స్కూలు నుండి పిల్లలొచ్చేక-ఈ ఉద్యోగ మెంతసుకవో నీకే బోధపడ్తుంది" అని ఉద్యోగం యిచ్చిన పెద్దమనిషి, పరిచయం చేసిన అన్న పక్కకు తప్పుకోగానే పశువులా మీదపడ్డాడు పళ్ళికిలిస్తూ,

"ఏమిటిది" అంటూ పెనుగులాడబోతే "ఏదిహేనువందలిచ్చి కొన్నానే చిలకా" అంటూ నవ్వేడు వెకిలిగా.

జరిగిన మోసం అర్థం కాగా కుప్పకూలిపోయింది నాగమణి. అప్పుడలా పతనమైన నాగమణి అలా అలా చేతులు మారుతూ ప్రస్తుతానికి పాకల్లోకి చేరిం.

రిక్షా ఆగిన చప్పుడు విని ఉలిక్కిపడి చూసింది నాగమణి.

పక్క గుడిసెలో వుండే సావిత్రి - రిక్షా దిగుతోంది.

ఆమెది రిక్షాకి సరిపడే శరీరం.

సల్లగావుంటుందేమో-నడిచేతారుద్రక్కల్లో వుంటుంది కదుల్తాంటే

ఐతే నలుపులో ఒక నిగారింపుంది.

ఆ కళ్ళలో ఒక వింత మెరుపుంది.

తన స్థూ కాయాన్ని అనువుగా ఆకర్షణీయంగా షోకు చేసుకోగల నేర్పుంది.

అందుకే ఆమె ఎప్పుడూ బిజీగావుంటుంది.

ఇది వరలో ఎక్కడెక్కడో పాచిపన్లు చేసుకుబతికేది.

ఇద్దరు మొగుళ్ళు తన నొదిలేస్తే మరో ముగ్గుర్ని తనే మార్చింది.

ఆఖరికి అలా, ఇలా కాదని డైరెక్టుగా వ్యాపారంలోకి దిగింది.

శారీరక సుఖం కోసం కోరి ఈ వృత్తిని వరించి చీకూచింతా లేకుండా హాయిగా గడగలిగే ఆమెను చూస్తే నాగమణికి ఆశ్చర్యం కలుగుతూంటుంది

నాగమణిని చూసి పలకరింపుగా నవ్వి "నంజుకు తిన్నారు నాయాళ్లు" అంటూ మూడ్రోజుల్నుంచీ జరిగిన భాగోతాన్ని నాగమణి అడక్కుండానే వివరించేస్తూ

మూడ్రోజుల క్రితం ఎవరో ముగ్గురు కుర్రాళ్లొచ్చి "బుక్" చేసుకెళ్ళేరు. అమె అదృష్టం కొద్దీ ఒక నైటు కంట్రాక్టు, మనుసు మూలాన్న మూడు రోజులకి పెరిగింది

ఇదిగో యిప్పుడే రావడం.

ఆమె వాలకం చూస్తుంటే "దక్షిణ" బాగానే తగిల్నట్టు కనబడ్తోంది. ఓ రెండ్రూపాయిలు బదులడిగితేనో" అనుకుంది నాగమణిమనసు.

ఆహార వ్యవహారాల్లో సిక్కొచ్చిగానూ నిర్మొగమాటం గానూ వుండే ఆమె మనస్తత్వాన్ని గుర్తుకుతెచ్చుకుని మిన్నకుండిపోయింది.

అప్పిచ్చే విషయంలో గురువులెంతో సావిత్రి అంతే

మౌనంగా తల తిప్పి మళ్ళీ వీధికేసి చూడసాగింది నాగమణి.

గుడిసె తలుపు తీసి లోని కెళ్ళిన సావిత్రి రెండు నిముషాల్లో మళ్ళీ బయటకొచ్చి నిలబడింది.

గతుక్కుమంది నాగమణి సావిత్రినిచూసి.

పస్తుల మూలాన్న ప్రాణాలు పోతూ గిరాకీ తగలక ఛస్తూంటే యిదొక పోటీనా!

ఆమె పంచకళ్యాణిలా సింగారించుకొని పక్కనే నిలబడ్డే బక్కచిక్కి ఎండు చేపలా వున్న తన వంక ఎవరేనా చూస్తారా?

సావిత్రి నాగమణి వంక చూసి కులాసాగా నవ్వింది.

"ఎలా వున్నాయ్ బేరాలు?"

నాగమణి సమాధానంగా ఓ జీవం లేని నవ్వు నవ్వింది.

మళ్ళా యిద్దరూ రోడ్డు మీదికి దృష్టి సారించేరు.

ఓ కుర్రాడు సైకిల్ మీద పోతూంటే ఆపి, "టైమెంతైంది బుల్లోడా" అనడిగింది సావిత్రి పైటజార్చి.

"పదకొండూ ఇరవై" అంటూ దూసుకుపోయేడా కుర్రాడు.

"ఇదిగో బుల్లోడా .... మాట" అంటూ అరిచింది సావిత్రి వెనుకనించి.

కుర్రాడాగలేదు. వెళ్ళిపోయేడు. ఆగిన పక్షంలో నెమ్మదిగా మాటల్లో పెట్టి లోపలికి లాగేదే.

"పాసింజర్లని" పట్టడంలో అదో ట్రిక్కు అటువంటి పన్లు నాగమణికి చేతకావు.

ఆ వీధి ఎలాంటిదో అందరికి తెల్సు.

ఎవరేనా తమంత తాముగా వచ్చినా, పరిచయమున్న బ్రోకర్స్, రిక్షా వాళ్ళూ తెచ్చిన బేరాలూ నొప్పుకోవడం తప్ప ఇటువంటి వెకిలి వేషాలువెయ్యడం ఆమె తత్వానికే విరుద్ధం.

పది నిముషాలు గడిచేయి.

బేరాల్ని నమ్ముకుంటే బతుకు తెల్లారేట్టు కనిపించట్లేదు.



ఎవరో ఒకరు ఆదుకుంటే తప్ప పరిస్థితికి నిలదొక్కుకోవడం కష్టం.

సావిత్రిని అడుగుదామని నోరుతెరిచేంతలో సావిత్రి "ఆ!" అని నోరు వెళ్ళబెట్టి అంతలోనే ఆక్కణ్నుంచి తప్పుకుంది వడివడిగా గుడిసెకు తాళం పెట్టేసి.

ఆశ్చర్యంగా సావిత్రి చూసిన వేపు చూసిన నాగమణి కూడా వణికి పోయింది తాపీగా సైకిల్ మీద వస్తున్న పాండుని చూసి.

పాండు ఆ వాడకి రక్షకుడు. భక్షకుడు కూడాను.

ఖాళీగా సైడు కాలువ నానుకుని వున్న స్థలంలో క్రమంగా గుడిసెలు లేపి చిన్న రాజ్యం స్థాపించి యీ కుటీరపరిశ్రమని బ్రహ్మాండంగా నడుపుతున్నాడు.

సెంట్రల్ జైల్లోంచన్నా తప్పించుకో వొచ్చేమో గానీ ఒక సారి వాడి [illegible]పడ్డ వాళ్ళు తప్పించుకోవడం కల్ల.

రక్తమాంసాలు పూర్తిగా [illegible]కునిగానీ ఎవర్నీ వొదిలిపెట్టడు.

కాని ఒకటిమాత్రం నిజం.

వాడి రాజ్యంలో ఉంటే ఎవరికీ భయపడక్కర్లేదు. ఎవర్నించీ ఏ దాడీ ఉండదు. కేసులూ జుల్మానాల మాట కల్లోకూడా తలవక్కర్లేదు.

అంచేత ఆవాడలో ఉండేవాళ్ళకి వాడే దేవుడు-వాడే రాక్షసుడు.


వాణ్ణి చూస్తూనే నాగమణి గుండెలు దడదడలాడేయి.

స్త్రీలోలుత్రికితం ఉన్నదంతా ఊడ్చుకుపోయేడు. "డబ్బాకీ మాపటికల్లా ఈకపోతే ఎముక లేరేస్తా" అని వార్నింగిచ్చి మరీ పోయేడు.

తుఫాన్మూలాన తనూ బయటికి కదల్లేకపోయేడు కాబోలు ఇప్పుడూడిపడ్డాడు.

బేరాల్లేవంటే నమ్మడు.






గుడిసెలోపల ప్రతి అంగుళం వెతుకుతాడు. గుడ్డలూడదీసి ఒళ్ళంతా తడుముతాడు స్వంత పెళ్ళామైనట్టు.

"సావిత్రైతే నెమ్మదిగా జారుకుందిగానీ తనెక్కడికి పోతుంది కాలు కదపలేని స్థితిలో ఉంటే."

తిరిగ్గా వొచ్చి ఆగి "తే" అన్నట్టు చేయి జాపేడు.

"లేవు" అంది నాగమణి బిగుసుకుపోయిన గొంతుతో.

"తెయ్యే బేగెల్లాల" అన్నాడు అక్కడి కేదో నాగమణి తనతో సరసమాడుతున్నట్టు.

"నిజం. ఈ ముసురుమూలాన్న ఒక్కటంటే ఒక్క బేరంకూడా తగల్లేదు. ఉన్న డబ్బంతా మొన్న నువ్వే ఊడ్చుకుపోయేవు అప్పట్నుంచీ పస్తులే నేను. పైగా జొరవొచ్చినట్టుగా ఉంది."

పాండు సైకిల్ దిగి స్టాండ్ వేసేడు.

"మరియాదగా యిస్తావేం మీ లంజలూ" అంటూ నాగమణి జబ్బ పట్టుకుని లోనికి నెట్టుకుంటూ వెళ్ళి "తే! ఎక్కడ పెట్టావో తీయ్" అంటూ మంచంమీదికి తోసేడు.

పాండు తోసిన తోపుకి సగం ప్రాణం పోయినట్లయింది. "తీస్తావా లేదా" అంటూ జుట్టుపట్టుకు లాగేడు మీదికి వంగాడు. కు రాయి వాసన గుప్పుమంది.

నఅసలే నిస్త్రాణగా ఉందేమో కడుపులో దే విట్లయింది ఆ వాసనకి.

ఆ తర్వాతేం మాట్లాళ్ళేదు నాగమణి.

ఆసమయంలో ఇంకేం మాట్లాడినా ప్రయోజనం ఉండదు. ఊరికే గింజుకుని ప్రాణాల్ని మరింత హైరానా పెట్టుకోవడ మెందుకని వాడు మీదనుంచి లేచేవరకూ శవంలా అలానే పడుకునుండిపోయింది.

ఆతర్వాత వాడు పాకంతా తిరగతోడుతూంటే గుడ్లప్పగించి చూస్తుండిపోయింది.

ఎక్కడా ఏమీ కనబడకపోవడంతో గళ్ళ లుంగీ ఓసారి బిగించి కట్టుకుంటూ—

"రేత్రికొత్తా లంజా. తబ్బిబ్బిద్దం సైకపొయ్యేవో వుండే నీ పని. ఒళ్లప్పగించేసి నియ్యోష్టంరా నా కొడకా అంటవే బిజినెస్సను కుంటన్నావేమో-నీకు మజాగానే ఉంటది-ఆళ్ళనోళ్ళూ యీళ్ళనోళ్ళూ కట్టలేకే నేన్సస్తన్నాను మద్దిన-" అని వార్నింగిచ్చి తిట్టుకుంటూ, తూలుకుంటూ వెళ్ళిపోయేడు.

పాండు వెళ్ళిన పావుగంటవరకూ అచేతనంగా అలాగే ఉండిపోయింది నాగమణి.

ఆ తర్వాత నెమ్మదిగా కాలూ చెయ్యీ కూడదీసుకు లేచింది. చీరె కట్టుకుని జుట్టు సరిజేస్కుంది. గొంతెండి నీరసంతో ఒళ్ళు తేలిపోతూండగా ఓ గ్లాసెసు మంచినీళ్లు తాగి ఒళ్లతిప్పుడు కొద్ది సర్దుకున్నాక మళ్ళీ బైటకొచ్చి నిలబడింది.

సావిత్రి ఇంకా ఐపులేదు.

పాండుకి ఝడిసి ఎక్కడో నక్కింది. అదృష్టవంతురాలు. మూడ్రోజుల సంపాదనా వాడిపాల పడకండా తప్పించుకుంది.

రోడ్డువంకే దీక్షగా చూస్తున్న నాగమణికి దారేబోయే వాళ్ళే తప్పితే "పాసింజర్లు" కనుచూపుమేరలో ఎక్కడా తగలట్లేదు.

సూర్యుడు నడినెత్తికెక్కేడు.

కడుపులో ఆకలిలా పైన ఎండ మండిపోతోంది.

ప్రక్కన గురువులి కొట్లో వ్యాపారం జోరుగా సాగిపోతోంది. గాలి మోస్కొస్తూన్న తినుబండారాల వాసనలు ఆకలిబాధల్ని ఇంకా ఎగదోస్తున్నాయి.

పళ్ల బిగువు నున్న ధైర్యం సన్నగిల్లుతోంది.

ఎప్పుడూ యీ పాటికి ఒకటి రెండుబేరాలు తగిలేవి. ఇవేళింకా బోణీ అయ్యే ఆశకూడా కనబట్టం లేదు. ఇలా ఐతే యీ ఆకలికీ, ఈ అనారోగ్యానికి యిక చచ్చి పోవడం ఖాయం అనుకుంది నాగమణి.

ఒక్క బేరం తగిలితే బాగుణ్ను.... ఎవరన్నా కరుణించి ఒక్కసారి - ఎవరన్నా ... ఎవరన్నా....

అప్రయత్నంగా నాగమణి దృష్టిఎధురుగా వస్తున్న నడి వయస్కుడి మీద పడింది.

నాగమణి మనసులో ఏదో ఆశ రెపరెపలాడింది.

చుట్టు పక్కలెవరూ లేరు.

తలొంచుకెళ్ళి పోతున్నాడు.

ఒక సారి పిలిస్తే.

గుండె దడదడలాడింది.

నోరు తెరిచి పిలిచే అలవాటు లేదు తనకి.

పిలిస్తే ఏమనుకుంటాడో!

రానంటే!

ఛీ అంటే!

అననీ .... ఏమైనా అననీ .... అడగంది అమ్మైనా పెట్టదంటారు ... ప్రయత్న లోపం ఎందుకుండాలి ...

"ఏమండీ"


తన గొంతు తనకే వినబళ్ళేదు.

వినబడినట్టు లేదు. వెళ్ళిపోతున్నాడు.

"ఏమండీ"








కొద్దిగా గట్టిగా గొంతెత్తి పిల్చింది.

ఏదో ధ్యాసలో పోతూన్నవాడల్లా ఆగేడు.

"మిమ్మల్నే ఓ సారిలా వస్తారా"

వచ్చేడు.

"లోనికి రండి"

అనుసరించేడు.

లోపలి కెళ్ళాక స్తబ్దుగా నిలబడింది నాగమణి. ఏమని అడగడం ... ఎలా అడగడం ... నలభై పైనే వుంటాయి. ఆ మాత్రం గ్రహింపుండదా ...

ఆలోచిస్తోంది నాగమణి.

"ఏమిటమ్మా సంగతి?"

"అమ్మ!" ఉలిక్కిపడింది నాగమణి. వెన్నులోంచి జరజరా ఏదో పాకినట్లయి ఒళ్లొక్కసారిగా జలదరించింది. ఆమూక్క విన్నాక మళ్ళీ నోరు పెగల్లేదు నాగమణికి. తనని అమ్మా అని పిలుస్తున్నాడు.

ఇంకా ఏముఖం పెట్టుకుని ఎలా అడుగుతుంది తను.

కానీ దేహపరిస్థితీ, మనఃపరిస్థితీ ముందుకు తోస్తున్నాయి....కడుపుకోసం... తప్పదు.... దానికోసమే చావలేక బ్రతికేది....నోరు

ప్పి ది.

"ఒక్కసారి ఉంటారేమోనని" నసిగింది.

ఈసారి విస్తుబోవడం ఆయన వంతైంది. ఓసారి నాలుగుపక్కలా కలయజూసి ఏదో అర్థమైనట్టు నవ్వి "నేనట్లాంటివాణ్ణి కాదమ్మా" అన్నాడు మృదువుగా.

అవమానంతో, సిగ్గుతో ఒళ్లు చచ్చిపో యింది నాగమణికి.

కొన్నిక్షణాల భయంకర మౌనం తర్వాత గొంతు పెకిల్చుతుంది.

"మీరట్లాంటివారని కాదు... మూడ్రోజు ల్నించీ... పస్తుల్ని భరించలేక...." ఆతర్వాత మాట రాలేదు.

ఆయన ఓ నిముషంపాటు అలానే నిల్చుండి పోయి తేరుకున్నాక జేబులోంచి ఒక ఐదు రూపాయల నోటు తీసిస్తూ - "ఉంచమ్మా" అన్నాడు.

పూర్తిగా వచ్చిపోయింది నాగమణి.

"మీరు... మీరు..."

"ఫర్లేదమ్మా! నీ తం డివంటివాణ్ణి. నా కి ఊరు కొత్త. ఏదో కోర్టుపనిమీద వొచ్చేను. ఈ సందిటువంటిదని తెలిస్తే వొచ్చేవాణ్ణి కాదు. ఏదో ధ్యాసలోపడి పోతూన్నవాణ్ణి పిల్చేసరికి ఏమిటో అనుకునొచ్చేను. నువ్వేం బాధపడకు. నాకలాంటి అలవాట్లు లేవు... ఇదుంచుకో"

మొదటిరోజు గదిలోకి నెట్టబడ్డప్పుడుకూడా అంత అవమానపళ్ళేదు.

దౌర్జన్యాన్నే కాదు, సౌజన్యాన్ని భరించ డంకూడా ఎంత కష్టమో తొలిసారి అర్థమైంది నాగమణికి. ఆయన జాలీ, వాత్సల్యమూ భరించరానివిగా వున్నాయి.

ఆయన కంటపడకండా కాళ్ళ కింది నేల పగిలి అధఃపాతాళానికి జారి పోతే ఎంత బాగుండు అనిపిస్తోంది.

"తీసుకోమ్మా"

"అమ్మ" మళ్ళీ అదే మాట.

తన నికృష్టపు బతుకును నిలూనా దహించేస్తో వాలనిపిస్తోంది ఆ మాట వింటుంటే.

అదేక్షణాన రోజూ తన గుడిసె ముందు కొచ్చి అడుక్కునే ముసిల్ది మనస్సులో మెదిలింది.

అవును. ఒళ్ళమ్ముకుంటున్నా యింకా ఒకళ్ళకి పెట్టగల స్థితిలోనే వుంది తను. ఆ స్థాయి నుంచి తను దిగజారలేదు.

ప్రాణం పోయినా సరే.

వొణుకుతున్న కంఠంతో చేతులెత్తి ఆయ నకు నమస్కరించి. "వెళ్ళండి బాబూ! వెళ్ళండి. ఈ పాపిష్టి దాన్ని క్షమించి వెళ్ళి పోండింక. మీ దయచాలు నాకు. మీడబ్బొద్దు. అది పుచ్చుకునే అర్హత నాకు లేదు. నేనింత వరకూ మానాన్నే అమ్ముకున్నాను. అభి మానాన్ని కాదు. మీ డబ్బు మీ దగ్గిరే వుంచు కుని కనీస దాన్నైనా నాకు మిగల్నివ్వండి. వెళ్ళండి బాబూ యీ రొచ్చు గుంటలోంచి త్వరగా వెళ్ళిపోండి" అన్నది రెండు చేతు ల్లోనూ మొహం దాచుకుని.

నాగమణిలో అంతకు మించి మరేమీ చలనం లేక పోయేసరికి ఒక నిముషం సేపు చూసి "వొస్తానమ్మా" అన్చెప్పి వెళ్ళి పోయే డాయన.

ఆడదై పుట్టి, కడుపు కోసం మానాన్ని అమ్ముకోడానికి సిద్ధపడ్డా, అభిమానం వొదులు కుని అమ్ముకునే స్థాయి నుండి అడుక్కునే స్థాయికి దిగజారి అవమానం పాలుకాలేని నాగమణి ఆయన వెళ్ళిపోగానే నిలబడ్డానికూడా ఓపిక లేక నేల మీద కూలబడి గుండె పగిలేలా కరువు తీరేలా భోరుమనేడవసాగింది. ✻





# రివెంజ్



కొనకంచి లక్ష్మీనరసింహారావు

ఆ పల్లెటూరు తారురోడ్డుకి పదిమైళ్ళ దూరంలో ఉం . పల్లెకు బాటసారుల్ని చరవేసే కాలిబాట మాత్రం ఏడుమైళ్లుండొచ్చు. ఆ కాలిబాట కిరుప్రక్కల నున్న చెట్లు దేశంలో ధరల్లా ఆకాశాన్ని చుంబిస్తుంటాయి. ఆ చెట్ల మధ్య ఎప్పుడో — ఔరంగజేబు